నిపుణ

నమస్తే తెలంగాణ
Telangana Today

# 'వెయ్యి ఉరిల మర్రి' గా పేరుగాంచిన ఊడలమర్రి ఏ జిల్లాలో ఉంది?



గ్రూప్స్ ప్రత్యేకం
తెలంగాణ చరిత్ర

## జూన్ 21 తరువాయి

**51. కింది వాటిలో ఏది సరైనది?**

నిశ్చితం (ఎ) - ప్రభుత్వం 1984లో జయభారత్ రెడ్డి అధ్యక్షతన 1975 ఆఫీసర్స్ కమిటీని నియమించారు

కారణం (ఆర్) - 1975, అక్టోబర్ 18న వెలువడిన రాష్ట్రపతి ఉత్తర్వులు ఉల్లంఘనకు గురయ్యాయని తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ అధ్యక్షుడు స్వామినాథన్ ఫిర్యాదుల వల్ల

పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?

ఎ) (ఎ), (ఆర్) రెండూ సత్యం (ఎ) కి (ఆర్) సరైన వివరణ
బి) (ఎ), (ఆర్) రెండూ సత్యం, కానీ (ఎ) కి (ఆర్) సరైన వివరణ కాదు
సి) (ఎ) సత్యం, కానీ (ఆర్) అసత్యం
డి) (ఎ) అసత్యం, కానీ (ఆర్) సత్యం

**జవాబు - ఎ**

**వివరణ** - 1984లో జయభారత్‌రెడ్డి అధ్యక్షతన 1975లో ప్రభుత్వం కమిటీ ఆఫ్ ఆఫీసర్స్‌ని నియమించింది.

1975 అక్టోబర్ 18న జారీ చేసిన రాష్ట్రపతి ఉత్తర్వును ఉల్లంఘించారని తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ అధ్యక్షుడు స్వామినాథన్ ఫిర్యాదు కారణం

**52. జస్టిస్ చిన్నపరెడ్డి తీర్పు - ముఖ్యాంశాల గురించి కింది వాక్యాలను పరిశీలించండి.**

1. భారత రాజ్యాంగంలోని అధికరణ 15 (3)లో పొందుపరిచిన అంశాలను అనుసరించి పార్లమెంట్ ఒక రాష్ట్రంలో గానీ, ఒక రాష్ట్రంలోని ప్రాంతంలో గానీ లేదా ఒక జిల్లాలో గానీ, లేదా తాలుకాలో లేదా ఒక గ్రామంలో ప్రభుత్వ ఉద్యోగాలకు నివాస అర్హతను నిర్దేశిస్తూ చట్టాన్ని రూపొందించడానికి అవకాశం ఉందని చెప్పడానికి ఏ మాత్రం అవకాశం లేదు అని తీర్పులో వెల్లడించారు.

2. పబ్లిక్ ఎంప్లాయిమెంట్ యాక్ట్ - 1957లోని 3వ సెక్షన్, దీనికి అనుబంధమైన ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ఎంప్లాయిమెంట్ రూల్స్- 1959 నియమావళి చెల్లనేరవని, వీటిని అమలు చేయరాదని తీర్పులో వెల్లడించారు.

పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?

ఎ) 1 సరైనది బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి డి) పైవేవీ సరైనవి కావు

**జవాబు - ఎ**

**వివరణ** - 1969 ఫిబ్రవరి 3న రిట్ పిటిషన్ (writ pettion no.2235/68, 3907/68, 3962/68)లలో తెలంగాణ ముల్కీ నిబంధనలు చెల్లవని జస్టిస్ చిన్నపరెడ్డి తీర్పునిచ్చారు.

జస్టిస్ చిన్నపరెడ్డి తీర్పు ముఖ్యాంశాలు - 1969 ఫిబ్రవరి 3న హైకోర్టు న్యాయమూర్తి చిన్నపరెడ్డి తెలంగాణ ప్రాంతంలోని కొన్నిరకాల ఉద్యోగాల్లో స్థానికులను మాత్రమే చేర్చుకోవాలనే ముల్కీ నిబంధనలకు అవకాశం ఇచ్చిన పబ్లిక్ ఎంప్లాయిమెంట్ యాక్ట్ 1957లోని 3వ సెక్షన్, దీనికి అనుబంధమైన ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ఎంప్లాయిమెంట్ నియమావళి చెల్లదని, వీటిని అమలు జరపరాదని తీర్పులో వెల్లడించారు. అంతేగాక 1968 ఏప్రిల్ 30న రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ప్రభుత్వ ఉత్తర్వులు కూడా అమలు జరుపరాదని ప్రభుత్వాన్ని ఆదేశించాడు. పబ్లిక్ ఎంప్లాయిమెంట్ చట్టం 1957లోని 3వ సెక్షన్ 1964లో సవరణకు గురయిందని ముల్కీల అమలు గడువు 5 సం.లు పెంచుతూ చేసిన సవరణ ఆ సవరణ కూడా చెల్లదని తీర్పులో ప్రకటించాడు. భారత రాజ్యాంగంలోని 16(3) అధికరణ రాష్ట్రీయ సంకుచిత భావాలను ప్రేరేపించడానికి ఉద్దేశించబడలేదని, అంతేకాకుండా ప్రభుత్వ ఉద్యోగాల నియామకాల విషయంలో అందరికీ సమాన అవకాశాలు కల్పించాలనే సూత్రాన్ని త్యాగం చేయకుండా పనిలో సమర్థతను పెంపొందించడానికి మాత్రమే అది ఉద్దేశించబడిందని స్పష్టం చేశారు. భారత రాజ్యాంగంలోని అధికరణ 16(3)లో పొందుపరిచిన అంశాలను బట్టి పార్లమెంట్ ఒక రాష్ట్రంలోగాని, ఒక రాష్ట్రంలోని ప్రాంతంలో గానీ లేదా ఒక జిల్లాలో గానీ లేదా తాలుకాలో గానీ ఒక గ్రామంలో ప్రభుత్వ ఉద్యోగాలకు నివాస అర్హతను నిర్దేశిస్తూ ఒక చట్టాన్ని రూపొందించడానికి అవకాశం ఉన్నదని చెప్పడానికి ఏ మాత్రం అవకాశం లేదు అని తీర్పులో వెల్లడించారు.

**53. తెలంగాణ రాష్ట్ర తొలి మంత్రివర్గం గురించి కింది వాక్యాలను పరిశీలించండి.**

1. మహమూద్ అలీ- ఉపముఖ్యమంత్రి, రెవెన్యూ, సహాయం పునరావాసం, యుఎల్‌సీ, స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖలు

2. నాయిని నరసింహారెడ్డి - హోం మంత్రి, జైళ్లు, అగ్నిమాపక శాఖ, కార్మిక ఉపాధి కల్పన

పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?

ఎ) 1 సరైనది బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి డి) పైవేవీ సరైనవి కావు

**జవాబు - సి**

**వివరణ** - తెలంగాణ రాష్ట్ర తొలి మంత్రివర్గం

1. కల్వకుంట్ల చంద్రశేఖరరావు - ముఖ్యమంత్రి, సాధారణ పరిపాలన, విద్యుత్, బొగ్గు, మున్సిపల్, పరిపాలన, పట్టణాభివృద్ధి, మంత్రులకు కేటాయించిన ఇతర శాఖలు
2. మహమూద్ అలీ - ఉపముఖ్యమంత్రి, రెవెన్యూ, సహాయం పునరావాసం, యు.ఎల్.సి. స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖలు
3. తాటికొండ రాజయ్య - ఉపముఖ్యమంత్రి, వైద్య, ఆరోగ్యశాఖ
4. నాయిని నరసింహారెడ్డి - హోం మంత్రి, జైళ్లు, అగ్ని మాపక శాఖ, కార్మిక ఉపాధి కల్పన
5. ఈటల రాజేందర్ - ఆర్థిక, ప్రణాళిక, పౌర సరఫరాలు, తూనికలు, కొలతలు, చిన్న మొత్తాల పొదుపు, రాష్ట్ర లాటరీలు, వినియోగదారుల వ్యవహారం

**54. రాష్ట్రపతి జారీ చేసిన ప్రెసిడెన్షియల్ ఆర్డర్ ఉల్లంఘన గురించి కింది వాక్యాలను పరిశీలించండి.**

1. జిల్లా స్థాయి కేడర్లను మార్చరు
2. నాన్ గెజిటెడ్ కేడర్లను జోనల్ స్థాయి గెజిటెడ్ కేడర్లుగా మార్చారు
3. నియామకాలు జరిగినప్పుడు ముందుగా ఓపెన్ కాంపిటీషన్ ద్వారా నింపిన కోటాకు బదులు రిజర్వ్ నింపుతారు

పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?

ఎ) 1, 2 సరైనది బి) 2, 3 సరైనది
సి) 1, 3 సరైనవి డి) పైవన్నీ

**జవాబు - డి**

**వివరణ** - జిల్లా స్థాయి క్యాడర్‌ను మార్చారు. నాన్ గెజిటెడ్ క్యాడర్‌ను జోనల్ స్థాయి గెజిటెడ్ క్యాడర్‌లుగా మార్చారు. రిక్రూట్‌మెంట్‌లో బహిరంగ పోటీ ద్వారా గతంలో పూరించిన కోటాలకు బదులుగా రిజర్వ్‌లు భర్తీ చేయబడతాయి

**55. కింది వాక్యాలను పరిశీలించండి.**

1. 2013 జూలై 11న తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సమస్యపై కాంగ్రెస్ కోర్ కమిటీ సమావేశం జరిగింది.
2. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుపై 2013 జూలై 30న ఏకగ్రీవంగా ఒక తీర్మానం ఆమోదించింది

పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?

ఎ) 1 సరైనది బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి డి) పైవేవీ సరైనవి కావు

**జవాబు - సి**

**వివరణ** - 2013 జూలై 11న తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సమస్యపై కాంగ్రెస్ కోర్ కమిటీ సమావేశం జరిగింది. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుపై 2013 జూలై 30న ఏకగ్రీవంగా ఒక తీర్మానం ఆమోదించింది.

కేంద్ర ఆర్థిక మంత్రి చిదంబరం 2013 ఆగస్టు 5న తెలంగాణ ప్రక్రియ ప్రారంభమైందని పార్లమెంటులో ప్రకటించారు. మరుసటిరోజు అంటే 2013 ఆగస్టు 6న ఆంటోని కమిటీని నియమిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.

2013 అక్టోబర్ 3న కేంద్ర హోంశాఖ రూపొందించిన తెలంగాణ నోటును కేంద్ర క్యాబినెట్ ఆమోదించింది.

2013 అక్టోబర్ 8న రక్షణమంత్రి ఏకే ఆంటోనీ చైర్మన్ గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ ఏర్పాటయింది.

2014 ఫిబ్రవరి 18న లోక్‌సభలో తెలంగాణ బిల్లు ఆమోదం పొందింది.

2014 ఫిబ్రవరి 20న రాజ్యసభలో తెలంగాణ బిల్లు ఆమోదం పొందింది. 2014 జూన్ 2న తెలంగాణ ఆవిర్భావం రోజు

**56. రాష్ట్రపది ఉత్తర్వులు కింది పోస్టులకు వర్తించవు. కింది వాక్యాలను పరిశీలించండి.**

1. రాష్ట్ర సచివాలయంలోని ఏదైనా పోస్టు
2. విభాగాధిపతి కార్యాలయాల్లో ఏదైనా పోస్టు

పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?

ఎ) 1 సరైనది బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి డి) పైవేవీ సరైనవి కావు

**జవాబు - సి**

**వివరణ** - రాష్ట్రపతి ఉత్తర్వులు కింది పోస్టులకు వర్తించవు

ఎ. రాష్ట్ర సచివాలయంలోని ఏదైనా పోస్టు
బి. విభాగాధిపతి కార్యాలయాల్లో ఏదైనా పోస్టు (రాష్ట్రంలో వివిధ శాఖాధిపతుల కార్యాలయాలను 51గా గుర్తించారు)
సి. రాష్ట్రస్థాయి ప్రత్యేక కార్యాలయాల్లో (27 రకాల స్పెషల్ ఆఫీసులను ప్రకటించింది.)
డి. రాష్ట్రస్థాయి కార్యాలయం లేదా రాష్ట్ర స్థాయి సంస్థల్లో ఏదైనా పోస్టుకు
ఇ. భారీ అభివృద్ధి పథకాలకు సంబంధించిన నాన్ గెజిటెడ్ పోస్టులు తప్పించి మిగిలిన అన్ని పోస్టులకు
ఎఫ్. హైదరాబాద్ సిటీ పోలీసు చట్టంలోని సెక్షన్ (3) క్లాజ్ (బి) కింద పేర్కొన్న ఏ పోలీసు ఆఫీసర్ పోస్టుకూ రాష్ట్రపతి ఉత్తర్వులు వర్తించవు (ఫ్రీజోన్ అని అర్థం)

**57. కింది వాక్యాలను పరిశీలించండి.**

1. 1972 నవంబర్ 21న పార్లమెంట్‌లో ఇంద్రజిత్ గుప్తా, పి.వెంకట సుబ్బయ్య, ఎస్.బి. గిరి తమ ఆంధ్ర ప్రాంత ప్రజల మనోభావాలను వివరించారు.
2. 1972 డిసెంబర్ 24న పంచసూత్ర పథకాన్ని పార్లమెంట్ ఆమోదించింది.

పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?

ఎ) 1 సరైనది బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి డి) పైవేవీ సరైనవి కావు

**జవాబు - ఎ**

**వివరణ** - 1972 అక్టోబర్ 24న ముఖ్యమంత్రి పీవీ నరసింహారావు అధికార పర్యటనపై ఏలూరు సందర్శించగా అక్కడి విద్యార్థులు పీవీ నరసింహారావును రాజీనామ చేయాలని డిమాండ్ చేశారు. 1972 నవంబర్ 21న పార్లమెంట్‌లో ఇంద్రజిత్ గుప్తా, పీ వెంకట సుబ్బయ్య, ఎస్‌బీ గిరి తమ ఆంధ్ర ప్రాంత మనో భావాలను వివరించారు. 1972 నవంబర్ 27న పార్లమెంట్‌లో ఆంధ్ర ఉద్యమం గురించి జరిగిన చర్చను విన్న ఇందిరాగాంధీ తన సీనియర్ మంత్రులతో చర్చించిన తర్వాత పరిష్కార మార్గంగా పంచసూత్రాల పథకం గురించి పార్లమెంట్‌లో ప్రకటించారు. 1972 డిసెంబర్ 23న పంచసూత్ర పథకాన్ని పార్లమెంట్ ఆమోదించింది.

**58. కింది వాక్యాలను పరిశీలించండి.**

1. రాంజీ గోండుతో సహా 1000 మందిని బ్రిటిష్ వారు పట్టుకొని 1860 ఏప్రిల్ 9న నిర్మల్ జిల్లాలోని ఖజానా చెరువు గట్టున ఉన్న ఊడలమర్రి చెట్టుకు ఉరి తీశారు
2. ఆనాటి నుంచి ఈ మర్రిచెట్టు 1000 ఉరిల మర్రిగా ప్రసిద్ధి చెందింది

పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?

ఎ) 1 సరైనది బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి డి) పైవేవీ సరైనవి కావు

**జవాబు - సి**

**వివరణ** - 1857-60 మధ్య ఆదిలాబాద్ జిల్లాలోని నిర్మల్ తదితర ప్రాంతాల్లో గోండులు అనే గిరిజనులు, రొహిల్లాలు అనే ముస్లింలు రాంజీ గోండు, హాజీ రొహిల్లాల నాయకత్వంలో తిరుగుబాటును ప్రారంభించారు. రాంజీ గోండు బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా మరాఠా, తెలుగు, రొహిల్లా, గోండు సైన్యాలను తయారు చేసి, వారికి సాయుధ శిక్షణ ఇచ్చి నిర్మల్, దాని చుట్టుపక్కల ప్రాంతాలను విముక్తి చేసి స్వయం పాలన చేపట్టారు. గిరిజనుల తిరుగుబాటును అణచడానికి బ్రిటిష్ వారు కల్నల్ రాబర్ట్ అనే సైనికాధికారి నాయకత్వంలో పెద్దసంఖ్యలో సైన్యాన్ని నిర్మల్ ప్రాంతానికి పంపించారు. బ్రిటిష్, నిజాం సైన్యం గోండులు, రొహిల్లాలపై దాడి చేసి చిత్రహింసలు పెట్టారు. గెరిల్లా యుద్ధ నైపుణ్యం గల రాంజీ గోండు సైన్యాలు మొదట కొంతమంది ఇంగ్లిష్ సైన్యాలను ఓడించారు. కానీ, బ్రిటిష్, నిజాం సైన్యాల సంఖ్య, ఆయుధసంపత్తి ఎక్కువకావడంతో గోండుల సైన్యం వీరోచితంగా పోరాడి ఓడిపోయారు. చివరి దాకా పోరాడిన రాంజీగోండుతో సహా 1000 మందిని పట్టుకొని నిర్మల్ ఖజానా చెరువుగట్టున ఉన్న ఊడలమర్రి చెట్టుకు 1860 ఏప్రిల్ 9న ఉరితీశారు. నాటి నుంచి 'వెయ్యి ఉరిల మర్రి' గా ప్రసిద్ధి చెందింది.



దొమ్మటి తిరుపతి
ఫ్యాకల్టీ,
ఎస్ జే ట్యుటోరియల్స్

---

### విద్య, ఉద్యోగ సమాచారం

## నిమ్స్‌లో 51 ఖాళీలు

**హైదరాబాద్‌లోని నిజామ్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (నిమ్స్)లో కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- మొత్తం ఖాళీలు: 51
- పోస్టులు: సీనియర్ రెసిడెంట్
- విభాగాలు: జనరల్ మెడిసిన్, పాథాలజీ, మైక్రోబయాలజీ, గైనకాలజీ, రేడియేషన్ ఆంకాలజీ తదితరాలు
- దరఖాస్తు: ఆఫ్‌లైన్‌లో
- చివరితేదీ: జూన్ 26
- వెబ్‌సైట్: https://nims.edu.in

## ఎయిమ్స్‌లో...

**మంగళగిరిలోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్)లో కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- మొత్తం ఖాళీలు: 70
- పోస్టులు: సీనియర్ రెసిడెంట్/ సీనియర్ డెమాన్‌స్ట్రేటర్
- విభాగాలు: అనాటమీ, అనస్థీషియాలజీ, బయో కెమిస్ట్రీ, సైకాలజీ, ఆర్థోపెడిక్స్, జనరల్ సర్జరీ తదితరాలు
- ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా
- ఇంటర్వ్యూ తేదీ: జూన్ 27
- వెబ్‌సైట్: https://www.aiimsmangalagiri.edu.in

## ఎన్‌టీపీసీలో...

**ప్రభుత్వ రంగ సంస్థ ఎన్‌టీపీసీ లిమిటెడ్‌లో కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- మొత్తం ఖాళీలు: 20
- పోస్టులు: ఎన్విరాన్‌మెంట్ మేనేజ్‌మెంట్
- అర్హతలు, ఎంపిక తదితరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: జూన్ 26
- వెబ్‌సైట్: www.ntpc.co.in


## ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం

- గ్రూప్స్: కరెంట్ అఫైర్స్, టీఎస్ ఎంసెట్ 2024 ప్రత్యేకం కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

---

# సెకండరీ ఎడ్యుకేషన్ కమిషన్‌కు మరోపేరు?



డీఎస్సీ ప్రత్యేకం
విద్యా దృక్పథాలు

1. విద్ అనే ధాతువుకు అర్థం?
ఎ) జ్ఞానం బి) విద్య
సి) తెలుసుకోవడం డి) సత్యం

2. సత్యాన్వేషణ చేసేదే విద్య అన్నది ఎవరు ?
ఎ) సోక్రటీస్ బి) ఫ్రోబెల్
సి) ప్లేటో డి) ఎమర్సన్

3. పబ్బజ్జ అనే విద్యార్థి దశ ఏ కాలంలో కనిపిస్తుంది?
ఎ) బౌద్ధకాలం బి) వేదకాలం
సి) ఇస్లాం కాలం డి) పైవేవీ కావు

4. లార్డ్‌కర్జన్ భారతీయ విద్యాకమిషన్‌ను ఎప్పుడు స్థాపించాడు?
ఎ) 1901 బి) 1902
సి) 1903 డి) 1904

5. ఇస్లాం కాలంలో ప్రాథమిక విద్యా కేంద్రాలను ఏమని పిలిచేవారు?
ఎ) పబ్బజ్జ బి) బిస్మిల్లా
సి) మక్తాబ్ డి) మదర్సా

6. గురుకుల విద్య ఏ కాలం నాటిది?
ఎ) బౌద్ధ కాలం బి) వేద కాలం
సి) ఇస్లాం కాలం డి) పైవేవీ కావు

7. ఉడ్స్ డిస్పాచ్ ప్రవేశపెట్టిన సంవత్సరం?
ఎ) 1902 బి) 1929
సి) 1854 డి) 1882

8. ఉచిత నిర్బంధ విద్య ఏ వయస్సు బాలబాలికలకు వర్తిస్తుంది?
ఎ) 6-14 బి) 1-5
సి) 1-20 డి) 5-10

9. ఎస్సీ, ఎస్టీ బలహీనవర్గాల విద్యకు ఆర్థిక సహకారం అందించే ఆర్టికల్?
ఎ) 350 (ఎ) బి) 360 (ఎ)
సి) 46 డి) 45 (ఎ)

10. 1937లో ఏ ప్రాంతంలో గాంధీ చేసిన విద్యావిధానాన్ని ప్రవేశపెట్టారు?
ఎ) నాగపూర్ బి) పోరుబందర్
సి) వార్దా డి) ఢిల్లీ

11. విహారాలు, మఠాలు ఏ కాలపు విద్యాకేంద్రాలు?
ఎ) ఆధునిక బి) ఇస్లాం
సి) వేదకాలం డి) బౌద్ధకాలం

12. ఈస్టిండియా కంపెనీవారు విద్యాబాధ్యతను ఎప్పుడు స్వీకరించారు?
ఎ) 1801 బి) 1813
సి) 1822 డి) 1823

13. ఇస్లాం కాలంలో ఏ ఉత్సవంలో బాలుడి విద్యాభ్యాసం ప్రారంభిస్తారు?
ఎ) మదర్సా బి) మక్తాబ్
సి) బిస్మిల్లా డి) షాదీ

14. రామ్మూర్తి సమీక్ష సంఘం ఎప్పుడు ఏర్పాటు చేశారు?
ఎ) 1990 బి) 1980
సి) 1970 డి) 1960

15. 1882లో ఏర్పడిన కమిషన్?
ఎ) హంటర్ కమిషన్
బి) ఉడ్స్ డిస్పాచ్
సి) హర్టాగ్ కమిషన్
డి) రాధాకృష్ణన్ కమిషన్

16. 1947లో దేశ అక్షరాస్యత శాతం?
ఎ) 50 బి) 14 సి) 30 డి) 19

17. ఎడ్యుకేర్ అనే పదం ఏ భాషలోనిది?
ఎ) లాటిన్ బి) జర్మన్
సి) ఫ్రెంచ్ డి) ఆంగ్లం

18. పరిమితార్థంలో విద్య దేనికి పరిమితమైంది?
ఎ) 3 H's బి) 4 H's
సి) 3 R's డి) 3 X's

19. మనస్సును నియంత్రించడమే విద్య అని అన్నది?
ఎ) పెస్టాలజీ బి) ప్లేటో
సి) డెక్టార్ డి) ఎమర్సన్

20. Duco అంటే?
ఎ) వృద్ధిలోకి తేవడం
బి) అవగాహన
సి) అన్వయం డి) పెరగటం

21. మోక్ష సాధనమే విద్య అన్ని ప్రబోధించేవి?
ఎ) వేదాలు బి) ఉపనిషత్తులు
సి) పురాణాలు డి) ఏదీకాదు

22. రెండో ప్రపంచయుద్ధం ఎప్పుడు ప్రారంభమైంది?
ఎ) 1939 బి) 1940
సి) 1938 డి) 1937

23. విద్యలో సామాన్య పరిజ్ఞానాన్ని ఎవరు పొందేవారు?
ఎ) శూద్రులు బి) వైశ్యులు
సి) బ్రాహ్మణులు డి) క్షత్రియులు

24. బౌద్ధ, హిందూ విద్యావిధానాల్లో ఏర్పడిన లోపాల సవరణకు ఏ సిద్ధాంతం ఆవిర్భవించింది?
ఎ) మోక్షసాధన సిద్ధాంతం
బి) కర్మ సిద్ధాంతం
సి) కార్య సిద్ధాంతం
డి) నైతిక సిద్ధాంతం

25. జీవిలో దాగున్న దాన్ని వివర్తనం చేసేదే విద్య అని అన్నది ఎవరు?
ఎ) మాంటిసోరి బి) ఫ్రోబెల్
సి) కొమినియస్ డి) సోక్రటీస్

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1.సి | 2.ఎ | 3.ఎ | 4.బి |
| 5.సి | 6.బి | 7.సి | 8.ఎ |
| 9.డి | 10.సి | 11.డి | 12.ఎ |
| 13.సి | 14.ఎ | 15.ఎ | 16.బి |
| 17.ఎ | 18.సి | 19.డి | 20ఎ |
| 21.బి | 22.ఎ | 23.ఎ | 24.డి |
| 25.బి | | | |

1. విద్య అంటే జీవించడానికి తయారుచేయడం కాదు. జీవితమే విద్య అని నిర్వచించినది?
ఎ) అరిస్టాటిల్ బి) సోక్రటీస్
సి) కొమినియస్ డి) జాన్‌డ్యూయి

2. 1964-66 మధ్యకాలంలో ఏర్పాటైన జాతీయ విద్యాకమిషన్ అధ్యక్షులు?
ఎ) కొఠారి బి) మొదలియార్
సి) సర్వేపల్లి రాధాకృష్ణన్
డి) జిడ్డు కృష్ణమూర్తి

3. 1986 జాతీయ విద్యా విధానంలో సూచించిన విద్యా ధ్యేయాలు?
ఎ) సార్వత్రిక విద్యను సాధించడం
బి) సమాన విద్యావకాశాలు పెంపొందించడం
సి) శాస్త్రీయ ఆలోచనలను పెంపొందించడం డి) పైవన్నీ

4. నైతిక విలువలు, ఆధారాలు ఉన్న ప్రవర్తన సత్ప్రవర్తన అని అభిప్రాయపడినవారు?
ఎ) బేకన్ బి) హెర్బర్ట్
సి) వైట్‌హెడ్ డి) రాస్

5. జాన్‌డ్యూయి ప్రకారం విద్య అనేది?
ఎ) ఏకధ్రువ ప్రక్రియ
బి) ద్విధ్రువ ప్రక్రియ
సి) త్రిధ్రువ ప్రక్రియ డి) పైవేవీ కావు

6. కింది వాటిలో నిరంతర విద్యను అందించే సంస్థలు?
ఎ) రాత్రి పాఠశాలలు
బి) టీవీ, రేడియో ప్రసార సాధనాలు
సి) వయోజన విద్యాకేంద్రాలు
డి) పైవన్నీ

7. నియమ నిబంధనలు సరళీకృతంగా ఉండే విద్యావిధానం?
ఎ) నియత విద్య
బి) నిరంతర విద్య
సి) యాదృచ్ఛిక విద్య డి) ఏదీకాదు

8. విద్యాప్రణాళిక రూపొందించేటప్పుడు దృష్టిలో ఉంచుకోవలసిన అంశాలు?
ఎ) సమకాలీన సామాజిక అంశాలు
బి) విద్యార్థి వికాసం
సి) భవిష్యత్తు సవాళ్లు
డి) పైవన్నీ

9. ప్రస్తుత విద్యాబోధన ఎలాంటి భావాలకు అనుగుణంగా ఉంది?
ఎ) గురుకుల భావన
బి) పాశ్చాత్య భావన
సి) భారతీయ భావన
డి) పైవేవీ కావు

10. జాన్‌డ్యూయి ఏ దేశ విద్యావేత్త?
ఎ) ఇంగ్లండ్ బి) రోమ్
సి) అమెరికా డి) ఫ్రాన్స్

11. త్రిధ్రువ ప్రక్రియలోని మూడు ధ్రువాలు?
ఎ) విద్యార్థి బి) ఉపాధ్యాయుడు
సి) సమాజం డి) పైవన్నీ

12. పాఠ్యప్రణాళిక అంటే?
ఎ) విద్యాలక్ష్యాలు సూచించేది
బి) విద్యాలక్ష్యాలు అనుసరించే ప్రణాళిక
సి) విద్యార్థుల మార్పు సూచించేది
డి) పైవేవీకావు

13. విద్యా సమాజశాస్త్రం విద్యలో ఏ లక్ష్యాలకు ప్రాముఖ్యతనిస్తుంది?
ఎ) ఆర్థిక
బి) విద్యార్థుల వైయక్తిక భేదాలకు
సి) సామాజిక డి) పైవేవీ కావు

14. మానవ సంబంధాలను అధ్యయనం చేసే శాస్త్రాన్ని ఏమంటారు?
ఎ) సమాజ శాస్త్రం
బి) సామాన్య శాస్త్రం
సి) మనోవిజ్ఞాన శాస్త్రం
డి) పైవేవీకావు

15. మానవ జీవన విధానాన్ని, జీవనశైలిని సూచించేది?
ఎ) సంస్కృతి బి) జాతి
సి) మతం డి) కులం

16. భారతదేశ భవిష్యత్ తరగతి గదిలో రూపుదిద్దుకుంటుంది అని భావించింది?
ఎ) కొఠారి
బి) భారతీయ జాతీయ విద్యావిధానం 1986
సి) సైమన్ డి) జిన్స్‌బర్గ్

17. భారత రాజ్యాంగం ఏ విలువలపై రూపొందించబడింది?
ఎ) సమానత్వం బి) సౌభ్రాతృత్వం
సి) స్వేచ్ఛ - సమన్యాయం
డి) పైవన్నీ

18. పని అనుభవం ప్రతిపాదించిన కమిటీ?
ఎ) కొఠారి కమిషన్
బి) యశ్‌పాల్ కమిటీ
సి) 1986 విద్యావిధానం
డి) సత్యం కమిషన్

19. బేసిక్ విద్యావిధానకర్త ఎవరు?
ఎ) అరవిందుడు బి) ప్రొ. రామ్మూర్తి
సి) గాంధీజీ డి) మెకాలే

20. పూర్వ ప్రాథమిక విద్యకు ప్రాముఖ్యత ఇచ్చింది?
ఎ) ఎస్. జనార్దన్ రెడ్డి కమిటి
బి) నూతన జాతీయ విద్యావిధానం
సి) సాడ్లర్ కమిషన్
డి) మొదలియార్ కమిషన్

21. సెకండరీ ఎడ్యుకేషన్ కమిషన్‌కు మరోపేరు?
ఎ) మొదలియార్ కమిషన్
బి) రామ్మూర్తి కమిషన్
సి) యశ్పాల్ కమిటీ
డి) ఆదిశేషయ్య కమిటి

22. కేంద్రంలో విద్యాశాఖకు నూతన పేరు?
ఎ) ఎడ్యుకేషన్ మినిస్ట్రీ
బి) ఎనర్జీ మినిస్ట్రీ
సి) మానవ వనరుల మంత్రిత్వ శాఖ
డి) CABE

23. మంచి పౌరసత్వం ఏ విలువల కిందికి వస్తుంది?
ఎ) రాజకీయ విలువలు
బి) సామాజిక విలువలు
సి) భౌతిక విలువలు
డి) నైతిక విలువలు

24. 'వార్ధ' విద్యావిధానానికి మరోపేరు?
ఎ) బేసిక్ విద్యావిధానం
బి) సెకండరీ విద్యావిధానం
సి) ప్రాథమిక విద్యావిధానం
డి) పూర్వ ప్రాథమిక విద్యావిధానం

25. భారతీయ విద్యావిధానం అనుకరణ?
ఎ) వైయక్తిక బి) సమన్వయ
సి) సామాజిక డి) పైవేవీకావు

26. భిన్నత్వంలో ఏకత్వానికి ఉదాహరణ?
ఎ) అమెరికా బి) ఇంగ్లండ్
సి) భారతదేశం డి) రష్యా

27. పాఠశాల విద్యాప్రమాణాల స్థాయి దేనిపై ఆధారపడుతుంది?
ఎ) విద్యార్థుల సంఖ్యపై
బి) ఉపాధ్యాయుల సంఖ్యపై
సి) ఉపాధ్యాయుల సమర్థత దక్షతపై
డి) పాఠశాల నిధులపై

28. సెకండరీ విద్యాకమిషన్ కాలం?
ఎ) 1964-66 బి) 1952-53
సి) 1966-68 డి) 1944-46

29. అందరికీ విద్య అనే నానుడి ఆచరణకు ఆమడదూరంలో ఉందని పేర్కొంది?
ఎ) సెకండరీ విద్యాకమిషన్
బి) కొఠారి కమిషన్
సి) తివారి కమిషన్
డి) NCTE

30. AEP అనేది?
ఎ) Adult Education Project
బి) Adolcence Education Project
సి) Aided Education Project
డి) Anti Education Prevention

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1.డి | 2.ఎ | 3.డి | 4.బి |
| 5.సి | 6.డి | 7.బి | 8.డి |
| 9.బి | 10.సి | 11.డి | 12.బి |
| 13.సి | 14.ఎ | 15.ఎ | 16.ఎ |
| 17.డి | 18.ఎ | 19.సి | 20.బి |
| 21.ఎ | 22.సి | 23.బి | 24.ఎ |
| 25.బి | 26.సి | 27.సి | 28.బి |
| 29.బి | 30.బి | | |

1. విద్యార్థి దశ అని ఏ ఆశ్రమాన్ని పరిగణిస్తారు?
ఎ) బ్రహ్మచర్య ఆశ్రమం
బి) గృహస్థ ఆశ్రమం
సి) వానప్రస్థ ఆశ్రమం
డి) సన్యాస ఆశ్రమం

2. వైద్యవిద్యలో అత్యంత ఉన్నతమైన విద్యాపీఠంగా రూపొందించింది?
ఎ) నలంద బి) తక్షశిల
సి) విక్రమశిల డి) నాగార్జున

3. లౌకిక విద్యావిధానాన్ని అనుసరించినవారు?
ఎ) అక్బర్ బి) జహంగీర్
సి) బాబర్ డి) ఔరంగజేబ్

4. అధోముఖ వడబోత సిద్ధాంతం ప్రతిపాదించింది?
ఎ) చార్లెస్ గ్రాంట్ బి) లార్డ్ కర్జన్
సి) విలియం బెంటింగ్
డి) లార్డ్ మెకాలే

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1. ఎ | 2. బి | 3. ఎ | 4. డి |

తెలుగు అకాడమీ సౌజన్యంతో